# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 26.07.2025 | 24 క్యారెట్లు 10,048.00 | కిలో వెండి 1,28,000 | 26 °C | సంపుటి:3 | సంచిక:208

www.vishalabharati.com


## కాంగ్రెస్‌ది పనికి రాని సర్వే : కిషన్‌రెడ్డి



- తెలంగాణలో కాంగ్రెస్ పనికిరాని సర్వే చేసింది
- మీడియాతో మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- 75 ఏళ్ల చరిత్రలో కాంగ్రెస్ ఏనాడు బీసీ జనగణన చేయలేదు
- బీసీలను కాంగ్రెస్ మభ్యపెడుతోందన్నారు
- బీసీల్లో ముస్లింలను కలపడం అన్యాయం
- బీసీలలో ముస్లింలను కలిపితే కుల గణన ఉండదు

2 లో



# మరో నాలుగు రోజులు దంచుడే..!

### తెలంగాణ వ్యాప్తంగా వరుణుడు విజృంభిస్తున్నాడు

- శుక్ర, శనివారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది
- రాష్ట్రవ్యాప్తంగా మొత్తం ముసురు వాన కురుస్తూనే ఉంది
- జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశాలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
తెలంగాణ వ్యాప్తంగా వరుణుడు విజృంభిస్తున్నాడు. ఇప్పటికే ఆసిఫాబాద్ లో రికార్డు వర్షపాతం నమోదైంది. శుక్ర, శనివారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో

మిగతా 2 లో



2 లో

- సీఎం రేవంత్ రెడ్డి దానిపై బ్రహ్మాస్త్రం ప్రయోగించారు
- 42 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలని తీర్మానం
- రాజ్యాంగ సవరణ చేసి ఆమోదముద్ర వేస్తే అమలు
- బీసీల సంక్షేమం కోరుకుంటున్నామని బీఆర్ఎస్ మద్దతు
- బీసీ రిజర్వేషన్స్ బిల్లు వివరాలను వెల్లడించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ
- ఎంపీలందరూ కేంద్రంపై ఒత్తిడి తేవాలని పిలుపు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: బీఆర్ఎస్ పార్టీ 'తెలంగాణ సెంటిమెంట్'తో రాజకీయాలు చేస్తూ పైచేయి సాధించాలని ప్రయత్నిస్తుంటే, సిఎం రేవంత్ రెడ్డి దానిపై ఓ బ్రహ్మాస్త్రం ప్రయోగించారు. అదే బీసీ రిజర్వేషన్స్! బీసీలకు విద్య, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలని శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు ఆ పార్టీ లైట్ తీసుకుంది. రాజ్యాంగ సవరణ చేసి ఆమోదముద్ర వేస్తే తప్ప దానిని రేవంత్ రెడ్డి అమలు చేయలేరు కనుక తాము కూడా బీసీల సంక్షేమం కోరుకుంటున్నామని చెప్పుకోవచ్చని ఆలోచనతో బీఆర్ఎస్ పార్టీ ఆ తీర్మానానికి మద్దతు పలికింది.

# రేవంత్ బీసీ బ్రహ్మాస్త్రం..!

### తెలంగాణ సెంటిమెంట్ తో బీఆర్ఎస్ రాజకీయాలు

## ఐఏఎస్ శ్రీలక్ష్మికి హైకోర్టులో ఊహించని షాక్



- ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి హైకోర్టులో ఊహించని ఎదురు దెబ్బ
- హైకోర్టులో ఆమెకు నిరాశ ఎదురయింది
- నిర్దోషిగా ప్రకటించాలని దాఖలు చేసిన పిటీషన్ విచారణకు షాక్ ఇచ్చింది
- హైకోర్టు ధర్మాసనం శ్రీలక్ష్మి పిటిషన్ను కొట్టివేసింది
- గాలి జనార్దన్ రెడ్డికి మైనింగ్ ను అప్పగించటంలో శ్రీలక్ష్మి ముఖ్య పాత్ర
- కింది కోర్టులో విచారణను ఎదుర్కోవలసిందే అని పేర్కొంది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. హైకోర్టులో ఆమెకు నిరాశ ఎదురయింది. ఓబులాపురం మైనింగ్ కేసులో తనను నిర్దోషిగా ప్రకటించాలని ఆమె దాఖలు చేసిన పిటీషన్ విచారణ ఆమెకు షాక్ ఇచ్చింది. తాజాగా నేడు ఓబులాపురం మైనింగ్ కేసులో శ్రీలక్ష్మి దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ

మిగతా 2 లో



విశాలభారతి, స్టేట్ బ్యూరో:
బీసీ రిజర్వేషన్ అంశంతోపాటు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ లేఖ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి స్పందించిన తీరుపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యంగ్య బాణాలు సంధించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ విలేకర్లతో మాట్లాడుతూ.. సోనియాగాంధీ రాసిన లేఖలో ఏముందో సీఎం రేవంత్ రెడ్డికి తెలియదన్నారు. కనీసం లేఖ

# సీఎం రేవంత్ రెడ్డిని చూస్తే జాలేస్తుంది: కేటీఆర్

### సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ వ్యంగ్య బాణాలు

- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ విలేకర్లతో మాట్లాడారు
- సోనియాగాంధీ రాసిన లేఖలో ఏముందో సీఎం రేవంత్ రెడ్డికి తెలియదు
- చదువు రాక సీఎం రేవంత్ రెడ్డి పరవశించి పోతున్నాడు
- కనీసం లేఖ చదివే తెలివి సైతం ఆయనకు లేదు
- సోనియా గాంధీ మాటలే రేవంత్ రెడ్డికి ఆస్కార్

మిగతా 2 లో



# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం అవ్వండి

### ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం విస్తృత సన్నాహాలు

- సమగ్ర ప్రణాళికలను సిద్ధం చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు
- సెప్టెంబర్ 30 నాటికి ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి
- ఓటర్ల జాబితా తయారీ వంటి ప్రాథమిక అంశాలపై వివరాలు సేకరణ
- ప్రజాస్వామ్య ప్రక్రియలో స్థానిక సంస్థల ఎన్నికలు కీలక పాత్ర

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం విస్తృత సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా.. సమగ్ర ప్రణాళికలను సిద్ధం చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా సెప్టెంబర్ 30 నాటికి ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఎస్ఈసీ లక్ష్యంగా పెట్టుకుంది.

2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
vishalabharathi Telugu Daily
శనివారం
26.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# రేవంత్ బీసీ బ్రహ్మాస్త్రం..!

- తెలంగాణ సెంటిమెంట్‌తో బీఆర్ఎస్ రాజకీయాలు
- సీఎం రేవంత్ రెడ్డి దానిపై బ్రహ్మాస్త్రం ప్రయోగించారు
- 42 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలని తీర్మానం
- రాజ్యాంగ సవరణ చేసి ఆమోదముద్ర వేస్తే అమలు
- బీసీల సంక్షేమం కోరుకుంటున్నామని బీఆర్ఎస్ మద్దతు
- బీసీ రిజర్వేషన్స్ బిల్లు వివరాలను వెల్లడించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ
- ఎంపీలందరూ కేంద్రంపై ఒత్తిడి తేవాలని పిలుపు




కానీ రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని తమ వేళ్ళతో తమ కళ్ళు పొడుచుకునేలా చేశారని చెప్పవచ్చు. దీనినే ఆయన తమపై బ్రహ్మాస్త్రంగా ప్రయోగించబోతున్నారని బహుశః ఈపాటికి బీఆర్ఎస్ పార్టీకి అర్ధమయ్యే ఉంటుంది. గురువారం ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో సమావేశమై బీసీ రిజర్వేషన్స్ బిల్లుతో ఏవిదంగా రాష్ట్ర రాజకీయాలను, దేశ రాజకీయాలను ప్రభావితం చేయవచ్చో వివరించారు. వారు చెప్పింది విన్నాక రాహుల్ గాంధీ "రాజ్యాంగంలో 50 శాతం రిజర్వేషన్స్ పరిమితి'ని బద్దలు గొట్టి బీసీలకు రిజర్వేషన్స్ కల్పిద్దామని చెప్పారు. దీని కోసం ఈ పార్లమెంట్ సమావేశాలలోనే ఇండియా కూటమి ఎంపీలందరూ కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణ చేయిద్దామని చెప్పారు.

ఒకవేళ బీసీ రిజర్వేషన్స్ తీర్మానాన్ని కాంగ్రెస్ అధిష్టానం కూడా పట్టించుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ 'తెలంగాణ సెంటిమెంట్' అస్త్రంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో ఆటాడుకునేది.

కానీ రాహుల్ గాంధీ దీని కోసం పార్లమెంటులో పోరాడటానికి సిద్దపడటంతో సిఎం రేవంత్ రెడ్డి 'బీసీ రిజర్వేషన్స్ హీరో'గా గుర్తింపు పొందబోతున్నారు. ఇది రేవంత్ రెడ్డి సాధించిన తొలి విజయంగా చెప్పవచ్చు. దీనిని మోడీ ప్రభుత్వం ఆమోదించినా, తిరస్కరించినా రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి లాభమే తప్ప నష్టపోవు. ఆమోదిస్తే దేశమంతా బీసీ రిజర్వేషన్స్ అమలుచేయాల్సి ఉంటుంది. లేకుంటే దీని కోసం కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులో కూడా పోరాడిందని, కానీ ప్రధాని మోడీ ఆ కుర్చీలో ఉన్నంత వరకు బీసీలకు రిజర్వేషన్స్ పెరగవు కనుక వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే చట్ట సవరణ చేసి అమలుచేస్తామని చెప్పుకొని బీసీలను ఆకట్టుకొని కాంగ్రెస్ పార్టీ విజయం సాధించవచ్చు. ముఖ్యంగా తెలంగాణలో ఇది బీఆర్ఎస్ పార్టీపై బ్రహ్మాస్త్రంలా పనిచేస్తుందని చెప్పవచ్చు.

ఎందుకంటే, లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే కేంద్రంలోకి అధికారంలోకి రాగలదు. బీసీ రిజర్వేషన్స్ అమలుచేయగలదు. కానీ తెలంగాణకు మాత్రమే పరిమితమైన బీఆర్ఎస్ పార్టీని శాసనసభ, లోక్ సభ ఎన్నికలలో గెలిపించినా అది బీసీలకు రిజర్వేషన్స్ పెంచలేదు! కనుక బీసీ రిజర్వేషన్స్ అస్త్రం ముందు తెలంగాణ సెంటిమెంట్ అస్త్రం పనిచేయకపోవచ్చు. ఈ బీసీ రిజర్వేషన్స్ అస్త్రం పనిచేస్తోందో లేదో త్వరలో జరుగబోయే బీహార్ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పరీక్షించుకోబోతోంది. ఒకవేళ ఈ అస్త్రంతో కాంగ్రెస్ పార్టీ ఆ ఎన్నికలలో గెలిస్తే ఇక అన్ని రాష్ట్రాలలో ఇదే అస్త్రం లేదా ఇలాంటి అస్త్రాలే ప్రయోగించడం తథ్యం. ఏది ఏమైనప్పటికీ బీఆర్ఎస్ పార్టీకి రేవంత్ రెడ్డి సరైనోడు అని చెప్పక తప్పదు.

## మరో నాలుగు రోజులు దంచుడే..!



(మొదటి పేజీ తరువాయి)

గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడనున్నట్లు ఎండీ తాజా అలర్ట్ జారీ చేసింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో హైదరాబాద్సహా రాష్ట్రవ్యాప్తంగా గురువారం మొత్తం ముసురు వాన కురుస్తూనే ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతుండ టంతో జన జీవనం ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. కాగా, పలు ప్రాంతాల్లో రికార్డు వర్షపాతం నమోదైంది. కుమురం భీం ఆసిఫాబాద్జిల్లా కౌటాలలో 6.5 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా, సిర్పూర్(టి) మండలం లోనవెల్లిలో 5.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ములుగు, భద్రాద్రి జిల్లాల్లో కిన్నెరసాని, ముర్రేడు, తాలిపేరు, జిల్లేరు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. అలాగే భూపాలపల్లి, ఖమ్మం జిల్లాల్లోనూ పలు చోట్ల లోలెవల్వంతెనలు మునిగిపోయాయి.

ఇక.. మున్నేరులో వరద ప్రవాహం కొనసాగగా, ఖమ్మం జిల్లా చిన్నమండవకు చెందిన పశువుల కాపరులు గురువారం మున్నేటి వరద ఒక్కసారిగా పెరగడంతో ఓ లంకలో చిక్కుకుపోయారు. వారిని ఖమ్మం ఎన్డీఆర్ఎఫ్బృందం, పోలీసులు పడవల సాయంతో కాపాడారు. ఈ రోజు నుంచి రెండు రోజుల పాటు కామారెడ్డి, మెదక్, జనగామ, హనుమకొండ, వరంగల్, ఖమ్మం, భద్రాద్రి, ములుగు, భూపాలపల్లి, నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్, ఆదిలాబాద్జిల్లాల్లో వర్షాలు కరుస్తాయని వెల్లడించారు. శనివారం అన్ని జిల్లాలకు వర్షం హెచ్చరిక ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డిని చూస్తే జాలేస్తుంది: కేటీఆర్

### సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ వ్యంగ్య బాణాలు



(మొదటి పేజీ తరువాయి)

చదివే తెలివి సైతం ఆయనకు లేదంటూ సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.

సీఎం రేవంత్ రెడ్డి తనకుందంటున్న డిగ్రీ సర్టిఫికేట్.. దొంగ డిగ్రీనేమో అంటూ ఈ సందర్భంగా కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ రాసిన లేఖలో ఏముందో తెలియకుండానే సీఎం రేవంత్ మురిసిపోయాడంటూ ఎద్దేవా చేశారు. సోనియా గాంధీ తనను మెచ్చుకుంటూ ఉత్తరం రాశారని చెబుతున్నాడన్నారు. కానీ చదువు రాక సీఎం రేవంత్ రెడ్డి పరవశించి పోతున్నాడని చెప్పారు.

అయితే రేవంత్ రెడ్డి కార్యక్రమానికి రాలేక పోతున్నానని మాత్రమే సోనియా గాంధీ రాసిన లేఖలో స్పష్టం చేశారని కేటీఆర్ వివరించారు. అంతేకానీ.. సదరు లేఖలో ఒక్క మాట కూడా ప్రశంస లేదని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాలేనన్న సోనియా గాంధీ మాటలే తనకు ఆస్కార్, లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులంటూ సీఎం రేవంత్ చెప్పుకొంటున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని చూస్తే జాలేస్తుందన్నారు.

తెలంగాణలో కుల గణన అంశంపై జులై 24వ తేదీ అంటే.. గురువారం న్యూఢిల్లీలోని ఏఐసీసీ నూతన కార్యాలయం ఇందిరా భవన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ, లోక్ సభ ఎంపీలతోపాటు ఆ పార్టీ అగ్రనేతలంతా హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమానికి ఆ పార్టీ అగ్రనేత, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్మన్ సోనియా గాంధీ హాజరు కాలేదు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి సోనియా గాంధీ ప్రత్యేకంగా లేఖ రాశారు. తనకు పార్టీ అగ్రనేత సోనియాగాంధీ స్వయంగా లేఖ రాయడంపై సీఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ లేఖ తనకు నోబెల్ అవార్డుతో సమానమన్నారు. అలాగే ఈ లేఖ ఆస్కార్ అవార్డుగా అభివర్ణించారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి స్పందనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైవిధంగా స్పందించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం అవ్వండి

- ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం విస్తృత సన్నాహాలు
- సమగ్ర ప్రణాళికలను సిద్ధం చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు
- సెప్టెంబర్ 30 నాటికి ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి
- ఓటర్ల జాబితా తయారీ వంటి ప్రాథమిక అంశాలపై వివరాలు సేకరణ



ఈ దిశగా.. జిల్లా యంత్రాంగాలు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సన్నాహాలను వేగవంతం చేస్తున్నాయి.

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన వనరుల లభ్యతను అంచనా వేయడానికి.. రాష్ట్ర ఎన్నికల సంఘం కలెక్టర్లకు కొన్ని సూచనలు చేసింది. ఆయా జిల్లాల్లో ఎన్నికలను ఎన్ని విడతల్లో నిర్వహించాల్సి ఉంటుంది అనే అంశంపై స్పష్టమైన ప్రణాళికలను రూపొందించాలని సూచించింది.

ఓటర్ల జాబితా తయారీ వంటి ప్రాథమిక అంశాలపై కూడా వివరాలు అందించాలని కలెక్టర్లను కోరింది. ఇది ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన కార్యాచరణను ఖరారు చేయడానికి దోహదపడుతుంది. ఈ సమగ్ర ప్రణాళికలు ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా.. సకాలంలో పూర్తి చేయడానికి సహాయపడతాయి. జిల్లా స్థాయిలో ఎన్నికల సామగ్రిని సమకూర్చుకోవడం, పోలింగ్ కేంద్రాలను గుర్తించడం, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలపై కూడా కలెక్టర్లు దృష్టి సారించాలని ఎస్ఈసీ స్పష్టం చేసింది. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించింది. మొత్తంగా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని తెలిపింది.

హైకోర్టు ఆదేశాలు ..హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికలను కచ్చితంగా సెప్టెంబర్ 30లోగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు ఎన్నికల నిర్వహణకు పూర్తిగా సిద్ధంగా ఉండాలని నిర్దేశించింది. హైకోర్టు ఆదేశాలను పక్కాగా పాటించి, నిర్ణీత గడువులోగా ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్ఈసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రక్రియలో పారదర్శకతను, నిష్పక్షపాతాన్ని పాటించడం అత్యంత ముఖ్యం.

ప్రజాస్వామ్య ప్రక్రియలో స్థానిక సంస్థల ఎన్నికలు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు చేరడంలో స్థానిక సంస్థలు వారధులుగా పనిచేస్తాయి. కాబట్టి.. సకాలంలో ఎన్నికలు నిర్వహించడం ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు, స్థానిక పాలన బలోపేతానికి దోహదపడుతుంది. ఈ ఆదేశాలతో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మరింత వేగవంతం కానుంది.

అంతే కాకుండా.. జిల్లా యంత్రాంగాలు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సన్నాహాలను ప్రారంభిస్తాయి. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి తెలంగాణ కేబినెట్‌లో చర్చించనున్నారు.

## గంగపుత్రుల బోనాలకు రామచంద్రరావుకు ఆహ్వానం

**సికింద్రాబాద్, విశాలభారతి:**
గంగపుత్ర సంఘం నాయకులు ఇటీవల తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా ఎంపికైన రామచంద్రరావును ప్రోగ్రాం కలుసుకున్నారు. హైదరాబాద్ నగర గంగపుత్ర సంఘం బోనాల పండుగ జాతరలో పాల్గొనాల్సిందిగా నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామచంద్ర రావుని కోరారు. అనంతరం ఆయనకు ఆహ్వాన పత్రం అందించారు. రామచంద్ర రావును సత్కరించారు. నగర సంఘం బోనాల పండుగకు ఈనెల 27%ష్ట్ర% కు తప్పకుండా రావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మహంకాళి జిల్లా కార్యదర్శి మద్దెర్ల శ్యాంసుందర్, రాష్ట్ర గంగపుత్ర సంఘం నాయకులు ఎర్రబోయిన మల్లేష్ ,నీలి యాదగిరి ,ముఠా గణేష్, ముద్రగడ గిరిధర్, శంకర్, రాజ్ కుమార్ ,సంజీవ్ ,సురేష్ , శివ ప్రసాద్ , శ్రీనివాస్ ,నర్సింగ్ రావు, సర్వేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌ది పనికి రాని సర్వే : కిషన్‌రెడ్డి

**విశాలభారతి, ఢిల్లీ:**
తెలంగాణలో కాంగ్రెస్ పనికిరాని సర్వే చేసిందని ఆరోపించారు కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి. 75 ఏళ్ల చరిత్రలో కాంగ్రెస్ ఏనాడు బీసీ జనగణన చేయలేదు. బీసీలను కాంగ్రెస్ మభ్యపెడుతోంది అంటూ ఘాటు విమర్శలు చేశారు. బీసీని ప్రధానిని చేసిన ఘటన బీజేపీది అంటూ చెప్పుకొచ్చారు.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..'దేశానికి అత్యధిక కాలం పని చేసిన రెండో ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారు. బీసీలను కాంగ్రెస్ మభ్య పెడుతోంది. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం అమలు చేయడంలో ఫెయిల్ అయ్యింది. బీసీల్లో ముస్లింలను కలపడం వల్ల బీసీ వర్గాలకి అన్యాయం జరుగుతోంది. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో బీసీ సీట్లలో ముస్లింలకు పోటీ చేసే అవకాశం కల్పిస్తున్నారు. కాంగ్రెస్ ప్రతిపాదించిన 42 శాతం రిజర్వేషన్లలో పది శాతం ముస్లింలకు ఇవ్వడం వల్ల నిజమైన బీసీలకు నష్టం జరుగుతుంది. 75 ఏళ్ల చరిత్రలో కాంగ్రెస్ ఏనాడు బీసీ జనగణన చేయలేదు. కాంగ్రెస్ పనికిరాని సర్వే చేసింది.

బీసీలలో ముస్లింలను కలిపేలా కేంద్రం కుల గణన ఉండదు. బీసీలకు న్యాయం చేసేలా కుల గణన ఉంటుంది. కాంగ్రెస్ ఏనాడు బీసీ సీఎం, బీసీని ప్రధానిని చేయలేదు. బీసీని ప్రధానిని చేసిన చరిత్ర బీజేపీది. మోదీ కన్వర్టెడ్ బీసీ ఎలా అవుతారు?. కాంగ్రెస్ హయంలోనే మండల కమిషన్ ద్వారా మోదీ కులాన్ని బీసీల్లో చేర్చాలి. బీసీల్లో చేర్చినపుడు కనీసం మోదీ ఎమ్మెల్యే కూడా కాదు. రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నాడు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అనేక కులాలు బీసీల్లో కలిశాయి. లంబాడాలను కూడా కన్వర్టెడ్ ఎస్టీ అంటారా?.

తెలంగాణలో ఎన్నికలొస్తే కాంగ్రెస్ ఓటమి ఖాయం. కాంగ్రెస్ పాలిత మూడు రాష్ట్రాల లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా వారి ఓటమి ఖాయం. రాహుల్ గాంధీది ఏ సామాజిక వర్గమో చెప్పాలి. ఎన్నికైన ప్రధాని మోదీపై అవాకులూ చెవాకులూ పేలడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం. 42శాతం రిజర్వేషన్లు బీసీలకు మాత్రమే ఇవ్వాలి. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టేందుకు మాకు అభ్యంతరం లేదు కానీ చట్టానికి లోబడి ఉండాలి. మేము అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు పూర్తిగా రద్దు చేస్తాం. మెట్రో విషయంలో రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తాను. ఫోన్ ట్యాపింగ్ కేసు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పిల్లి మొగ్గలు వేస్తున్నారు' అంటూ ఘాటు విమర్శలు చేశారు.

## ఐఏఎస్ శ్రీలక్ష్మికి హైకోర్టులో ఊహించని షాక్

- ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి హైకోర్టులో ఊహించని ఎదురు దెబ్బ
- హైకోర్టులో ఆమెకు నిరాశ ఎదురయింది
- నిర్దోషిగా ప్రకటించాలని దాఖలు చేసిన పిటిషన్ విచారణకు షాక్ ఇచ్చింది
- హైకోర్టు ధర్మాసనం శ్రీలక్ష్మి పిటిషన్ను కొట్టివేసింది
- గాలి జనార్దన్ రెడ్డికి మైనింగ్‌ను అప్పగించటంలో శ్రీలక్ష్మి ముఖ్య పాత్ర
- కింది కోర్టులో విచారణను ఎదుర్కోవలసిందే అని పేర్కొంది

(మొదటి పేజీ తరువాయి)

జరిపిన హైకోర్టు ధర్మాసనం శ్రీలక్ష్మి పిటిషన్ను కొట్టివేసింది.

ఓబులాపురం మైనింగ్ కేసులో శ్రీలక్ష్మిది కీలక పాత్ర...

ఇప్పటికే ఓబులాపురం మైనింగ్ కేసులో శ్రీలక్ష్మిని న్యాయస్థానం నిందితురాలిగా తేల్చింది. ఇక కోర్టు తీర్పు నేపథ్యంలో సిబిఐ ఆమెపైన విచారణ జరపనుంది . గాలి జనార్దన్ రెడ్డికి ఓబులాపురం మైనింగ్ ను అప్పగించటంలో శ్రీలక్ష్మి ముఖ్య పాత్ర పోషించారని ఆరోపణల నేపథ్యంలో ఆమె పైన కేసు నమోదయింది. సిబిఐ దీనిపై ప్రస్తుతం విచారణ జరుపనుంది.

**కోర్టులో పోరాడుతున్న ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మి ...**

ఓబులాపురం మైనింగ్ కేసులో గత కొంతకాలంగా శ్రీ లక్ష్మి పోరాడుతూనే ఉంది. ఈ కేసులో శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్ను 2022 అక్టోబర్లో సిబిఐ కోర్టు కొట్టేసింది. సిబిఐ కోర్టు తన డిశ్చార్జి పిటిషన్ను కొట్టివేయడాన్ని సవాల్ చేస్తూ శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్ దాఖలు చేసింది. గతంలో దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం శ్రీలక్ష్మి పిటిషన్ను అనుమతించింది. కేసు నుండి తప్పిస్తూ తీర్పును కూడా వెలువరించింది.

**శ్రీలక్ష్మి కేసు విషయంలో జరిగిన పరిణామాలివే**

ఆ తర్వాత సిబిఐ శ్రీ లక్ష్మి కేసు విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం సిబిఐ వాదన వినకుండా ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని అభిప్రాయం వ్యక్తం చేసింది. మళ్లీ ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకొని తాజాగా విచారణ జరపాలని ఈ పిటిషన్ను తిరిగి హైకోర్టుకు పంపింది. దీనిని మూడు నెలల్లో తేల్చాలని ఆదేశించింది.

**శ్రీలక్ష్మి ఓబులాపురం మైనింగ్ కేసులో చేసిందిదే**

ఇక సిబిఐ తరపు న్యాయవాది మళ్ళీ హైకోర్టులో తమ వాదనలను బలంగా వినిపించారు. 2006లో శ్రీలక్ష్మి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఓబులాపురం మైనింగ్ లీజ్ వ్యవహారం ముందుకు సాగిందని సీబీఐ తరపు న్యాయవాది హైకోర్టులో వాదించారు. ఓబులాపురం మైనింగ్ లీజులు కట్టబెట్టడానికి శ్రీలక్ష్మి అన్ని రకాల అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సిబిఐ తమ వాదనను వినిపించింది.

**వాస్తవాలు బయటకు రానివ్వని శ్రీలక్ష్మి...**

ఈ కేసులో ఆరో నిందితురాలు శ్రీ లక్ష్మి వాస్తవాలను బయటకు రానివ్వకుండా మరోసారి పిటిషన్ దాఖలు చేశారని తెలంగాణ హైకోర్టుకు సిబిఐ నివేదించింది. ఈ క్రమంలో హైకోర్టు ఆమె పిటిషన్ కొట్టేసింది అని తెలిపింది. ఇక ఈ విషయాన్ని ప్రస్తుత రివిజన్ పిటిషన్ లో ప్రస్తావించకుండా మరోసారి పిటిషన్ దాఖలు చేశారని, ఓఎంసీకి లీజుల మంజూరులో శ్రీ లక్ష్మి అధికార దుర్వినియోగానికి పాల్పడినట్టు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని, కింది కోర్టులో విచారణను ఎదుర్కోవలసిందే అని అని పేర్కొంది. ఈ క్రమంలోసిబిఐ వాదనలను పరిగణలోకి తీసుకున్న తెలంగాణ హైకోర్టు ఆమె పిటీషన్ ను కొట్టివేసింది.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం
26.07.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



## నర్సింహా రావు నగర్‌లో పర్యటించిన కళ్లెం



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్ లోని నర్సింహా రావు నగర్ లో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనిలో గాల వరద నిట్టి కాలువ మాన్ హెూల్స్ వద్ద చెత్తాచెదారం చేరి వర్షపు నీరు కాలువలోకి వెళ్లడం లేదని, దీంతో రోడ్లపై వర్షపు నీరు నిలచి వాహనదారులకు ప్రమాదకరంగా మారిందని తెలపడంతో, కార్పోరేటర్ వెంటనే సంబంధిత సిబ్బందితో మాట్లాడి డివిజన్ లో ఉన్నటువంటి వరద నిట్టి కాలువల మాన్ హెూల్స్ శుభ్రం చెయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు గ్రామం నందు శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమాలు శుక్రవారం జూలై 25 నుండి ఆదివారం జులై 27 వరకు జరుగును, శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని కోరారు, మొదటి రోజు శుక్రవారం తేది 25న ఉదయం 6: 30 నిమిషాలకు శ్రావణ శు" పాండ్యమి శ్రీ మహాగణపతి పూజ,అఖండ దీపారాధన, మండపారాధన, భూత్వీకరణం అగ్ని ప్రతిష్టాపన జలాధి వాసము నీరాజనం తీర్థ ప్రసాదాలు జరిగాయి, జులై 27న ఆదివారం తెల్లవారుజామున 459 నూతన దేవాలయంలో మంత్ర ప్రతిష్ట శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట పూర్ణాహుతి నిర్వహించడం జరుగుతుందని కావున కుంట్లూరు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లి యొక్క ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలను స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యుల తరఫున కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలకు దాతగా నిలిచిన వంగాల వేణుగోపాల్ రెడ్డి




◆ **సొంత గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడమే నా ప్రాధాన్యత**

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలం సింగరాజుపల్లి గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో వంగాల వేణుగోపాల్ రెడ్డి తన సొంతగ్రామమైన సింగరాజుపల్లి పాఠశాల అభివృద్ధికి ఎంతైనా తోడ్పడుతానని, ఆలోచనతో గత కొద్ది సంవత్సరాల క్రితం పాఠశాలలో దాదాపు 12 లక్షల ఖర్చుతో లైబ్రరీ మరియు సైన్స్ ల్యాబ్ తన సొంత డబ్బులతో రెండు రూములు నిర్మించి, వాటిలోని మెటీరియల్ తో నవా ప్రారంభించారు. కొద్ది రోజుల క్రితం తన మనవడి జన్మదినం సందర్భంగా 110 మంది విద్యార్థులకు వాటరు బాటిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, పాఠశాలలో వాటర్ ప్లాంట్ లేక ఇబ్బందికరంగా ఉంది అని పిల్లలు విన్నవించుకోవడం ద్వారా, ఈరోజు 50 వేల రూపాయలు ఖర్చుతో కూడిన మినరల్ వాటర్ ప్లాంట్ బహుకరించి ప్రారంభించడం జరిగింది. మరియు గ్రామంలోని శివాలయం పునరుద్ధరణకు కూడా తోడ్పడుతున్నారు. ఇన్ని రకాలుగా సహకరిస్తున్న వంగాల సరళ, వేణుగోపాల్ రెడ్డి గారికి, గ్రామస్తులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు మా గ్రామంలోని పాఠశాలలకు,మీరు చేసిన సహాయ సహకారాలకు మా యొక్క గ్రామం ఎంతో రుణపడి ఉంటుందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం సుచిత్ర ఆనంద్, పాఠశాల ఉపాధ్యాయులు, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ పెద్ద మల్లారెడ్డి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకపోతుల నరసింహ గౌడ్ గ్రామ పెద్దలు కత్తుల సోమిరెడ్డి, వడ్లకొండ పద్మయ్య గౌడ్, కొండ చిన్న మల్లారెడ్డి, కొమ్ము రాములు, దాసగాని బిక్షపతి, కొండ చిన్న బుచ్చిరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## యువత దేశ భవిత

**పబ్బు రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల సమన్వయకర్త**

**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని చిన్నకొండూరు రోడ్డులో లావణ్య ఐ'కేర్ హాస్పిటల్%డ%ఆప్టికల్స్ ని కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజ్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి వారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ యువత దేశ భవిత అని అయన అన్నారు. యువత స్వయం ఉపాధి పై దృష్టి సారించి,దేశ అభివృద్ధిలో భాగం కావాలని ఆయన సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాటంరాజు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోగుదాల రమేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ కంశెట్టి భాస్కర్ గుప్తా శైలజ,మాజీ సర్పంచ్ బక్క శ్రీనాథ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్,వీరమల్ల సత్తయ్య,ల్యాబ్ టెక్నీషియన్ శివ,చుక్క సుదర్శన్,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గణేష్ డ్రగ్ హౌస్ ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ నవ జీవన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్**



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్ లోని కుంట్లూర్ గ్రామ ప్రధాన రోడ్డు మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ డ్రగ్ హౌస్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా డ్రగ్ హౌస్ ఏర్పాటు చేసిన ఉప్పుల మాథ్యగిరి , మొర్రి మల్లేష్,మెండే క్రిష్ణ, మెండే మల్లేష్ లకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా హయత్ నగర్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డ్రగ్ హౌస్ ఏర్పాటు చేసినందుకు వారు అభినందించారు.

కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు వెంకట్ రెడ్డి, నర్సింహా, హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చిన్న గౌని రవీందర్ గౌడ్, బిజెపి పార్టీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, బీజేపీ జిల్లా నాయకులు జంజ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## జన వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**తొర్రూరు, విశాలభారతి:**
జన వికాస ఆధ్వర్యంలో తొర్రూరు మండలం చీకటయాపాలెం గ్రామంలో హనుమకొండ హాస్పిటల్ లక్ష్మీ నర్సింహ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్ బార్ తండా లింగమూర్తి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్ తేజస్విని మహిళల కోసం ప్రతి ఒక్కరి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని పరీక్షలు చేసి ఉచితంగా మందులు140 మందికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్. యం. పి(రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్) మురళి మాట్లాడుతూ.. బాల వికాస చేసిన సేవలు మా గ్రామంలో అందిసున్న వారికి మా యొక్క కృతజ్ఞతలు తెలుపుతున్నాం అని అన్నారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ జె.శైలజ మాట్లాడుతూ.. ఈ అవకాశం మహిళల కోసం ప్రత్యేకం సీజనలొ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు పరిశుభ్రత పాటించాలని కోరారు ఈ కార్యక్రమంలో జన వికాస కో ఆర్డినేటర్ జె.శైలజ,శోభ రాణి హాస్పిటల్ లక్ష్మీ నర్సింహ సిబ్బంది సుభాష్, కృష్ణ,వేణి, స్రవంతి,రాజేష్ ఆశావర్కర్లు ఉమ,రజిత, ఇతరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

**గంజాయి సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు**




**వాజేడు, విశాలభారతి:**
వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధి టేకులగూడెం వైకుంఠ ధామం పరిసర ప్రాంతంలో గంజాయి సేవిస్తున్నారు అని నమ్మదగిన సమాచారం మేరకు పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ , మరియు పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లగా ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా కనపడ్డారు. వారిని పరిశీలించగా 256 గ్రాములు గంజాయి (దాని విలువ 12800 ) స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేయడం జరిగింది. దొరికిన వ్యక్తులను వివరించగా టేకులగూడెం గ్రామానికి చెందిన జవ్వ గణేష్ తండ్రి మల్లయ్య, ఏటూరు నాగారం మండలం చిన్న బోయినపల్లి గ్రామానికి చెందిన గుడిపాటి గణేష్ తండ్రి జబ్బర్, అనే వ్యక్తులు చత్తీస్గడ్ రాష్ట్ర బీజాపూర్ జిల్లా మద్దెడు ఏరియా నుండి కొంత సేవించడానికి మరియు కొంత ఎక్కువ ధరకు అమ్మడానికి తీసుకురావడం జరిగిందని తెలియజేశారు.
ఇద్దరు నేరస్తులపై కేసు నమోదు చేయగా ఏటూరు నాగారం మండలం చిన్న బోయిన పల్లె గ్రామానికి చెందిన గుడిపాటి గణేష్ పారిపోగా టేకులగూడెం గ్రామానికి చెందిన జవ్వ గణేష్ ను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పేరూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది అన్వేష్, నరేష్, నారాయణమూర్తి పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం
26.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## స్కాలర్ షిప్‌లు ప్రభుత్వాల భిక్ష కాదు



**తొర్రూరు, విశాలభారతి:**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపి) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తొర్రూరు పట్టణంలో విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఏబీవీపి నాయకులు విశ్వాస్, సాయి, మహేష్, కార్తీక్, రవి, శ్రీకాంత్, జగన్, మదన్,బన్నీ,పూజిత, బిందు,నిహారిక,సాత్విక, శ్రీవాణి, హర్షిత, కావ్య, అనుష,శృతి, శ్రీజ, సహజ లతో పాటు 500మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉంచాలి
- కలెక్టర్ నారాయణరెడ్డి
- శంషాబాద్ కమ్యూనిటీ ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ నారాయణరెడ్డి సూచించారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేపట్టాలని, రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన శంషాబాద్ పట్టణంలోని కమ్యూనిటి ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి సరిపడు వైద్య సిబ్బంది ఉన్నారా? లేదా ? అని అక్కడి మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అవసరమైతే తనకు తెలియజేయాలన్నారు. హాజరు పట్టిక ప్రకారం వైద్యాధికారి, సిబ్బంది విధుల్లో ఉన్నారా లేదా అని పరిశీలించారు. సి. హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి మెడికల్ ఆఫీసర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల ఔషధాలు సరిపడేలా అందుబాటులో ఉండాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రికి రోజు ఎంతమంది అవుట్ పేషంట్, ఇన్ పేషెంట్లు వస్తుంటారని డాక్టర్‌ను ప్రశ్నించారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను సందర్శించారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. మందులను అందుబాటులో ఉంచాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా వారం రోజుల్లో చర్యలు తీసుకొని శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ సీ వైద్యాధికారి దుర్గలత, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు పాల్గొన్నారు.

# దేవస్థానంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం



**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలో శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో,ట్రినిటీ విద్యాలయాల సౌజన్యంతో,శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ పర్యవేక్షణలో శ్రీ భవాని అమ్మవారి కి మహిళ భక్తులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి దేవస్థానముకు విచ్చేసే భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లను చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు పెద్ది సుధాకర్ శర్మ అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలం, అర్చనలం నిర్వహించారు. పట్టువస్త్రాలతో, పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనల పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ శ్రీ భవాని అమ్మవారి దయ ప్రతి ఒక్కరిపై ఉండాలని అందులో భాగంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమ అర్చన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం ఆనందదాయకమని స్పష్టం చేశారు. ఈ పూజ ద్వారా వారి కుటుంబాలలో సుఖ సంతోషాలు కలగడంతో పాటు చౌటుప్పల్ మున్సిపాలిటీ సైతం అభివృద్ధి బాటలో పయనిస్తుందని దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రావణమాసము 3వ శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో వరలక్ష్మి వ్రత కార్యక్రమం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు నవయుపాలన పాటించి అమ్మవారి కృపాకటాక్షములకు పాత్రులు కావలసిందిగా కోరుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్య,డాక్టర్ ఉజ్జిని మంజుల,ప్రధాన కార్యదర్శి,ట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కే వి బి కృష్ణరావు,ఉపాధ్యక్షులు బోబ్బిళ్ళ సంధ్య,కోశాధికారి పోలోజు శ్రీలత,దేవాలయ ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,గుర్రం వెంకటేశం,వర్కాల వెన్నెల రవి గౌడ్,తూర్పాటి నరసింహ,మహిళా భక్తులు చింతల విజయ లక్ష్మి,బత్తుల లత,సంద గళ్ళ విజయ తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

# భార్యను కత్తితో పొడిచి పరారైన భర్త

**భార్యపై అనుమానం పేను భూతమై హత్యకు దారి తీసిన ఘటన**



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
భర్త అనుమానం ఓ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది, అగ్ని సాక్షిగా మూడు ముళ్ళు వేసిన భార్య పైన ఓ భర్త కర్కషంగా మారి కత్తితో దాడి చేసి కుటుంబ సభ్యుల ముందే దారుణంగా హత్య చేశాడు, ఈ సంఘటనతో పుట్టినరోజు వేడుక లు కాస్త హత్యకు దారితీసాయి ఈ ఘటన గురువారం రాత్రి రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది, ఈ ఘటనకు సంబంధించి ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, స్థానికులు నుంచి సేకరించిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లాకు చెందిన శ్రీనివాస్ సమ్మక్క (42) దంపతులు కాగా సమ్మక్క అక్క కళావతి తో శ్రీనివాస్కు గతంలో వివాహం జరిగింది.

శ్రీనివాస్ పాత ఇనుప సామాన్ వ్యాపారం చేస్తూ ఉంటాడని వీరికి నలుగురు పిల్లలు కూడా ఉన్నారు కళావతి ఆరోగ్య సమస్యలతో అనారోగ్య బారిన పడటంతో ఇరువురు కుటుంబ సభ్యులు పెద్దల సమక్షంలో మాట్లాడుకుని శ్రీనివాస్కు సమ్మక్కను ఇచ్చి రెండవ వివాహం చేశారు అయితే వీరికి కూడా ఇద్దరూ సంతానం ఉన్నట్లు తెలిపారు, కొన్నాళ్లపాటు సాఫీగా సాగిన వీరి దాంపత్య జీవితంలో కొన్ని కారణాలవల్ల సమ్మక్కపై శీనుకు అనుమానం పెరిగింది, ఇతర వ్యక్తులతో తన భార్య సమ్మక్క చనువుగా ఉంటున్నట్లు గుర్తించి భార్యపై అనుమానం రోజుకింత పెంచుకుని కొన్ని రోజుల క్రితం వీరికి గొడవ జరగడంతో అదే విషయంపై గత 15 రోజుల క్రితం సూర్యాపేట జిల్లాలో కుల పెద్దల సమక్షంలో పంచాయతీ కూడా చేశారని ఆ తర్వాత సమ్మక్క హైదరాబాద్ వచ్చి రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలో బీసీ కాలనీ నందు నివాస ఉంటుందని అదే కాలనీలో శ్రీనివాస్ మేనకోడలు అయిన రాజేశ్వరి కూడా సమ్మక్క ఉండే బీసీ కాలనీలో ఉంటుండడంతో రాజేశ్వరి కుమార్తె జన్మదిన సందర్భంగా గురువారం రాత్రి సమ్మక్కను వారి కుటుంబ సభ్యుల తో ఆహ్వానించడంతో జరిగింది, అందులో భాగంగా శ్రీనివాస్ సమ్మక్క కూడా బర్త్డేకు విచ్చేశారని రాజేశ్వరి కుమార్తె కేక్ కట్ చేస్తున్న క్రమంలో సమ్మక్కతనం మొబైల్ నందు వీడియో ఫోటోలు తీస్తున్న క్రమంలో శ్రీనివాస్ ఒక్కసారిగా సమ్మక్కపై కత్తితో దాడి చేసి గొంతు కోసి హత్య చేశాడని సమ్మక్క అక్కడి అక్కడే క్రింద పడిపోయి మృతి చెందినట్లు తెలిపారు, అనంతరం శ్రీనివాస్ అక్కడే నుండి సూర్యాపేటకు పారిపోయినట్లు ఈ ఘటనలో స్థానికులు కుటుంబ సభ్యులు వెంటనే అబ్దుల్లాపూర్మెట్ పోలీసులకు సమాచారం అందజేయడంతో ఘటన స్థలానికి చేరుకొని సమ్మక్క హత్యకు గల కారణాలను సేకరించారు సమ్మక్క మృత తెలిపారు.



## మాదిగ జర్నలిస్ట్ ఫోరం మరిపెడ మండల అధ్యక్షుడుగా చింత వెంకన్న

**డోర్నకల్, విశాలభారతి:**
తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ, చుక్క అశోక్ రాష్ట్ర కార్యదర్శి, ముఖ్యఅతిథిగా విచ్చేసి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఆర్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం. తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం మరిపెడ మండలం నూతన మండల అధ్యక్షులు చింత వెంకన్న, ఉపాధ్యక్షులు గంగుల వెంకటేష్, కార్యదర్శి తప్పెట్ల సురేష్ ,కోశాధికారి భాష్పంగు వెంకన్న, సహాయ కార్యదర్శి భాష్పాంగ్ సోమన్న, రాష్ట్ర నాయకులు జిన్నా లచ్చయ్య, ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం తొర్రూర్ మండల జర్నలిస్టులు, నరసింహులపేట మండల జర్నలిస్టులు, పెద్దవంగర జర్నలిస్టులు, ఇతర మండల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు అనంతరం తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ, తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద వితరణ


**దేవరుప్పుల, విశాలభారతి:**
మండల కేంద్రంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని మండలానికి చెందిన ఆర్యవైశ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఇరుకుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వనమాల శ్రీనివాస్,కోశాధికారిగా యామ సంతోష్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ప్రాంగణంలో అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ యామ ఆంజనేయులు ఆర్మీ జవాన్ ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న సందర్భంగా జై వాసవి ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో ఆర్మీ జవాన్ ను శాలువాతో ఘనంగా సత్కరించి ఆయన సేవలను కొనియాడుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు బుక్క రామయ్య, బెలిదే నరసయ్య, గజ్జి సోమయ్య, శ్రీరంగం నరసయ్య, కందుకూరి రవి, గట్టు రవి, ఇమ్మడి బిక్షపతి, యామ ఆంజనేయులు, శ్రీరంగం సందీప్, మాశెట్టి గౌతం, వనమాల సురేష్, జూలకంటి మల్లికార్జున్, బుక్క శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

**నాగవర్షిత్ రెడ్డి నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షులు**

**చౌటుప్పల్, విశాలభారతి:**
మండలంలోని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండలం స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నేలపట్ల గ్రామం లో ఆ పార్టీ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పరిషత్ రెడ్డి విచ్చేసి స్థానిక సంస్థల్లో ప్రతి ఒక్క కార్యకర్త పోటీ చేసి విజయం సాధించాలని సందేశం ఇస్తూ ఈసారి చౌటుప్పల మండలంలో కాషాయ జండా ఎగరడం ఖాయమని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పట్టణ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్, పోలోజు శ్రీధర్ బాబు,దూడల బిక్షం గౌడ్,గుజ్జుల సురేందర్ రెడ్డి,రమణగోని శంకర్,ఉడుగు యాదయ్య గౌడ్,బత్తుల జంగయ్య గౌడ్,ముత్యాల భూపాల్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్,చినుకుని మల్లేశం యాదవ్,శాగ చంద్రశేఖర్ రెడ్డి,రాధారపు సత్తయ్య,చౌట సంపత్,పబ్బు వంశీ,లగోని పాండు,బుటి శ్రీను,కయితి రమేష్ గౌడ్,బాతరాజు సత్యం,దుర్గ,కృష్ణ,, యాస అశోక్ రెడ్డి,పబ్బుతి శేఖర్ గౌడ్,దిండు భాస్కర్ గౌడ్,కట్ట కృష్ణ, ఉబ్బు బుచ్చయ్య,పొట్టబతిని బాలరత్నం,అల్మాసిపేట గౌతం తదితరులు పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్ 'సర్కిల్'లో ఏసీబీ దాడుల కలకలం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
రాజేంద్ర నగర్ సర్కిల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు కలకలం సృష్టించాయి. జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ అధికారులు అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టారు. డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఏసీబీ అధికారులకు అడ్డంగా బుక్కయినట్లు సమాచారం. అక్రమ లావాదేవీలు, అవినీతి ఆరోపణల నేపథ్యంలో అధికారులు ఆయన్ను విచారిస్తున్నారు. కార్యాలయంలోని పలు దస్త్రాలు, డిజిటల్ డేటా, నగదు వివరాలను పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం ఏసీబీ సోదాలు కొనసాగుతుండగా, మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. అవినీతి నిరోధక దాడులతో కలకలం రేగింది. ఏసీబీ రైట్స్ విషయం నియోజకవర్గ పరిధిలో చర్చనీ అంశంగా మారింది. ఎక్కడ చూసినా ఈ విషయం మాట్లాడుకుంటూ ప్రజలు కనిపించారు.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.